నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 113 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం 17, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

శంషాబాద్‌లో విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్,నవంబర్16(నమస్తే ఉదయం): విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ ఆగడం లేదు. తాజాగా బాంబు బెదిరింపులతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం అత్యవసరంగా ల్యాండింగ్ అయ్యింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బ్యాంకాక్‌కు విమానం బయలుదేరింది. అయితే విమానం బయలుదేరిన కాసేపటికే ఓ కాల్ కాలవడంతో ఎమర్జెన్సీగా విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో బాంబు ఉందంటూ ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే విమానాన్ని తిరిగి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ అయ్యింది. విమానంలో ప్రయాణికులను దింపి భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో ఎటువంటి బాంబు లేదని నిర్ధారించారు. ఇది ఫేక్ కాల్‌గా అధికారులు తేల్చారు.

గుజరాత్ గులాంలుగా శిండే.. అజిత్ పవార్‌లు

- ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్‌లు కాలరాసారు
- తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసింది
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఏడాది కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

చంద్రాపూర్,నవంబర్ 16(నమస్తే ఉదయం): శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నియోజవర్గం గుగ్గూస్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. ?మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. ఏడాది కాలంలో తెలంగాణలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చామని క్లారిటీ ఇచ్చారు. ఈ దేశంలో గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ ఏడాది కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మహారాష్ట్రలో ప్రజా తీర్పును ఏక్ నాథ్ శిండే అజిత్ పవార్ కాలరాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిండే.. అజిత్ పవార్ గుజరాత్ గులాంలుగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రాపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ పడ్ వేకర్ ను 50 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ప్రవీణ్ ను గెలిపిస్తే మీకు ఇక్కడ ఒక అన్న ఉంటారు హైదరాబాద్ లో మరో అన్నగా నేను ఉంటా అన్నారు. ఇక రేపు ఇక రెండోరోజు ఆదివారం ఉదయం నాగ్‌పూర్ నుంచి నాందేడ్ చేరుకుంటారు. నయగావ్, భోకర్, షోలాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ కు తిరిగి రానున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 20న జరగనున్న మిగతా.. 2లో

భాజాపా ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రాధాన్యత

- ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉంటుంది
- ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి మా నినాదం
- భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ
- ఉగ్రవాదులు భారత్‌ను భయపెట్టలేరు
- పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరిన ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 16(నమస్తే ఉదయం): ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్‌కు పరోక్షంగా సవాల్ విసిరారు. ఉగ్రవాదులు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేకపోతున్నారన్నారు. భయం భయంగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మోడీ అన్నారు. శనివారం హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో ప్రధాని ఉగ్రవాదం, అభివృద్ధి, ప్రభుత్వ విధానాలపై కూలంకషంగా చర్చించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను వీక్షించిన ఆయన ఆ ఘటనపై స్పందించారు. "ఈ రోజు నేను 26/11 దాడికి సంబంధించిన నివేదికలను ఎగ్జిబిషన్‌లో చూశాను. ఆ సమయంలో ఉగ్రవాదం భారతీయులకు పెద్ద ముప్పు. ప్రజలు సురక్షితంగా లేరని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు ఉగ్రవాదులు తమ సొంత ప్రదేశాల్లో కూడా సురక్షితంగా లేరు. భయంభయంగా బతుకు తున్నారు. ఇక, వారు మనల్ని భయపెట్టలేరు" అని ఆయన అన్నారు. అనంతరం మోడీ తమ ప్రభుత్వం అనుసరిస్తున్న మిగతా.. 2లో

బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

- జీ -20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 16(నమస్తే ఉదయం): ప్రధాని నరేంద్రమోడీ బ్రెజిల్‌లో జరిగే జీ-20 సమ్మిట్ కోసం బయలు దేరారు. బ్రెజిల్ సహా గయానా, నైజీరియా దేశాల్లో పర్యటించ నున్నారు. గతేడాది జీ-20సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని మిగతా.. 2లో

కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

- డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది
- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు

వరంగల్,నవంబర్16(నమస్తే ఉదయం): కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా? ... డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచ లన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు మిగతా.. 2లో

ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

- పదకొండు నెలల్లో మెరుగైన పాలన
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- విద్యావిధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- తెలంగాణ పీసీసీచీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం): గత పదేళ్లపాలన కంటే పదకొండు నెలల్లో మెరుగైన పాలన అందించామని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య పాత్ర పోశించిందని అభిప్రాయపడ్డారు. పోరాటాలకు, చైతన్యానికి వరంగల్ మారు పేరు అని కొనియాడారు. ఈనెల 19న వరంగల్‌లో నిర్వహించబోయే మహిళా సదస్సులో మిగతా.. 2లో

నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం): రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం మిగతా.. 2లో

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

- అమిత్ షా, నడ్డా, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఈసీ నోటీసులు

న్యూఢిల్లీ, నవంబర్ 16(నమస్తే ఉదయం): బీజేపీ, కాంగ్రెస్ పార్టీల స్టార్ క్యాంపెయి నర్లు అయిన అమిత్ షా, రాహుల్ గాంధీలు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం శనివారం నోటీసులు జారీ చేసింది. ఇద్దరు చేసిన వ్యాఖ్యలు ఎన్ని కల కోడ్‌ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపిం చింది. బీజేపీ, కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు జేపీ నడ్డా, మల్లికార్జున ఖర్గే మహారాష్ట్ర, జారండ్ఎన్నికలకు రెండు రోజుల ముందు, సోమవారంలోగా మిగతా.. 2లో

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అరుదైన రికార్డు

- అత్యధిక కేసులు పరిష్కరించిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్

త్రిపుర, నవంబర్ 16(నమస్తే ఉదయం): త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది.. న్యాయమూర్తిగా అత్యధిక కేసులు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డ్ సృష్టించారు.. ఈ క్రమంలో.. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు.. మరోవైపు.. జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటివరకు 92 వేల కేసులు పరిష్కరించారు జస్టిస్ మిగతా.. 2లో

పేద ప్రజలకు బిజెపి అండ

- మూసీ నిద్ర కార్యక్రమం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 16(నమస్తే ఉదయం): నగరంలో మూసీనదికి ఇరువైపులా నివాసం ఉంటున్న ప్రజల ఇండ్లను కూల్చాలని ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. బుల్డోజర్ కి అడ్డం వచ్చినా ఇండ్లు కూల్చడం ఆగదూ, పేదప్రజల ఇండ్లు

బిజెపి మూసీ నిద్ర కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కూల్చడమే మా లక్ష్యం అన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. గత నాలుగు నెలలుగా భారతీయ జనతా పార్టీ తరఫున బాధిత ప్రజలకు భరోసా కల్పించాం, ధర్నా చౌక్‌లో ధర్నాలు చేసాం. ఈరోజు బాధిత ప్రజలతో కలిసి వాళ్ల నివాసాల్లో నిద్ర చేసే కార్యక్రమం చేస్తున్నాం. ముఖ్యమంత్రి ప్రకటనలతో ప్రజలు భయ పడుతున్నారు. ఎప్పుడు ఏ బుల్డోజర్ వచ్చి మాఇళ్లు కూలగొడ్తుం దోనన్న భయంతో ప్రజలు అనారోగ్యాని గురైతున్నారు. ఒక జాతీయ పార్టీగా, పేద ప్రజల కోసం పని చేసే పార్టీగా మిగతా.. 2లో

మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు

- ప్రకాష్ గౌడ్, గాంధీలకు సిగ్గుందా?
- దేవుళ్లను మోసం చేసిన మొదటి వ్యక్తి ఈ రేవంత్ రెడ్డి
- కేసీఆర్ అంటే ఒక శక్తి
- మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు
- సోనియా గాంధీని మాత్రమే కాదు. మొత్తం ప్రజలందరినీ మోసం చేశాడు
- గాడ్సే వారసుడు రేవంత్ రెడ్డి.
- రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లాద్రి నాయుడు, షేక్ అరిఫ్‌లు తమ అనుచరులతో కలిసి కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంలో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 16(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న పరిణామా లను మీరంతా గమనిస్తూనే ఉన్నారు. తెలంగాణ ఏర్పడిన మొదట్లో హైదరాబాద్‌కు పెట్టుబడులు రావని, హిందూ-ముస్లింలు గొడవలు జరుగు తాయని ప్రచారం చేశారు. కానీ కేసీఆర్ అభివృద్ధే కులం, సంక్షేమమే మతం అన్నట్లుగా అభివృద్ధి చేసి అవన్నీ ప్రచారాలే అనే విధంగా చేశారు. దేశంలో తెలంగాణను ఎన్నో రంగాల్లో రోల్ మోడల్‌గా నిలిపారు. వ్యవసాయం, విద్యుత్, పేద వాళ్లను ఆదుకోవటం, సంక్షేమం, ఇంటింటికి నీళ్లు ఇచ్చే కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లో తెలంగాణను నంబర్ వన్ చేశారు. కరోనా లాంటి సమయంలోకు సంక్షేమం ఆపకుండా పేదలను కడుపులో పెట్టుకొని చూశారు. ఆయన చేసిన అభివృద్ధి కారణంగానే రాజేంద్రనగర్ లో ప్రకాష్ గౌడ్ ను ప్రజలు గెలిపించారు. పైరవీల కోసం అక్కడి ఎమ్మెల్యే పార్టీ మారినప్పటికీ,మేము ఉన్నామని కార్యకర్తలు బలంగా నిలవటం చూస్తుంటే గర్వంగా ఉంది. మిగతా.. 2లో

విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా?

- రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?
- ఏబీవీపీ నాయకులపై దాడి చేయడం దుర్మార్గం
- ట్రిపుల్ ఐటీ ఘటనలపై కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం): ట్రిపుల్ ఐటీ ముట్టడికి వెళ్తున్న ఏబీవీపీ నాయకులు అరెస్ట్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఖండించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ.. ఏబీవీపీ నాయకులపై



పోలీసుల, బాసర ట్రిపుల్ ఐటీ సెక్యూరిటీ సిబ్బంది దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఆత్మహత్య చేసుకున్న బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి న్యాయం చేయమంటే విచక్షణారహితంగా దాడి చేయిస్తారా? అని, బాసర ట్రిపుల్ లో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది? విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోరా? అని ఆయన ప్రశ్నించారు.అంతేకాకుండా.. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ఎందుకు మిగతా.. 2లో

భాజాపా ప్రభుత్వంలో
అభివృద్ధికి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

విధానాలను స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, ఓటు బ్యాంకు రాజకీయాలకు దూరంగా ఉందని అన్నారు. 'ప్రజల కోసం, ప్రజలచే అభివృద్ధి' అనేది తమ ప్రభుత్వ స్పష్టమైన లక్ష్యమన్నారు. తాము ప్రజా ప్రయోజనాల దిశలో మాత్రమే పయణిస్తున్నామన్నారు. భారత్‌ను అభివృద్ధి



చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశాన్ని సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, భారతీయులు తమ నమ్మకాన్ని అందించారని, ఆ నమ్మకాన్ని పూర్తి చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం, పుకార్లను కూడా ఆయన ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో యువతలో రిస్క్ తీసుకునే స్ఫూర్తి కొరవడిందని, అయితే గత 10 ఏళ్లలో ఇది పూర్తిగా మారిపోయిందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో 1.25 లక్షలకు పైగా నమోదైన స్టార్టప్‌లు ఉన్నాయని, మన యువత దేశం గర్వించేలా చేయాలని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్యం, ఉపాధి కల్పన పథకాలను కూడా ప్రధాని ప్రస్తావించారు.

"మన దేశంలో మరుగుదొడ్లు నిర్మించాలనే ప్రచారం ప్రారంభించబడింది. ఈ పథకం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా ఉపాధిని సృష్టించడం, ఆర్థిక వ్యవస్థను పెంపొందించడంలో సహాయపడింది. ఈ పథకం గౌరవం, భద్రతను అందిస్తుంది." అని తెలిపారు.

బ్రెజిల్ పర్యటనకు ప్రధాని నరేంద్రమోడీ

(మొదటి పేజీ తరువాయి)

నైజీరియాలోలో పర్యటించబోతున్నారు. 5 దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని గయానకు వెళ్లడం ఇదే మొదటిసారి. ప్రధాని తన 5 రోజుల పర్యటనలో మొదటి రెండు రోజులు(నవంబర్ 16-17) నైజీరియాలో గడపనున్నారు. "నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నా పర్యటన ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విశ్వాసం గురించి నేను భారతీయ సమాజాన్ని, నైజీరియాలోని స్నేహితులను కలవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను." అంటూ ప్రధాని ట్వీట్ చేశారు. నవంబర్ 18-19 తేదీల్లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా ఆతిథ్యం ఇవ్వనున్న G20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రధాని తదుపరి బ్రెజిల్‌లోని రియో& జెనీరోకు వెళతారు. ఆ తర్వాత ప్రధాని గయనాలో పర్యటించనున్నారు. 1968 తర్వాత ఒక భారత ప్రధాని ఈ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. అక్కడ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు గయానా పార్లమెంట్‌లో ప్రసంగిస్తారు. తన పర్యటనలో మోడీ 2వ ఇండియా-కారికోమ్ సమ్మిట్‌లో కరేబియన్ దేశాల నాయకులతో చర్చించనున్నారు.

త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి అరుదైన రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

అమర్‌నాథ్‌గౌడ్.. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్ గౌడ్.. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్ గౌడ్ తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఈడీ కొరడా

(మొదటి పేజీ తరువాయి)

తమ రెస్పాన్స్ తెలియజేయాలని ఆదేశించింది.నవంబర్ 06న ముంబైలో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ "మహారాష్ట్ర నుంచి అవకాశాలను, పెట్టుబడులను ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టారు" అని అన్నారు. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేశారని ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేసింది." రాహుల్ గాంధీ తన ప్రకటనతో మహారాష్ట్ర యువతను రెచ్చగొడుతున్నారు. ఇది జాతి ఐక్యత, సమగ్రతకు ప్రమాదకరం. ఆయన ప్రసంగం అబద్ధాలతో నిండి ఉంది. మహరాష్ట్ర గుజరాత్, ఇతర రాష్ట్రాల ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వం సృష్టించేందుకు ప్రయత్నించారు." అని నవంబర్ 11న ఈసీ ఎదుట బీజేపీ కంప్లైంట్ చేసింది. నవంబర్ 12న జారండ్ ధన్‌బాద్‌లో అమిత్ షా మాట్లాడుతూ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు విభజన, దురుద్దేశపూరిత ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. " అమిత్ షా తన ప్రసంగంలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, దేశంలో తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను తొలగించాలని యోచిస్తోందని ఆరోపించారు. " ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నవంబర్ 13న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది.

నేటి నుండి
గ్రూప్-3 పరీక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు.పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని TGPSC సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

పేద ప్రజలకు బిజెపి అండ

(మొదటి పేజీ తరువాయి)

భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందనే ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తున్నాం.

పేద ప్రజలకు అండగా భారతీయ జనతా పార్టీ నిలబడుతుంది. మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపే ప్రయత్నం చేస్తున్నారు. గండిపేట్ నుండి చౌటుప్పల్ వరకు మూసీలో కలుస్తున్న డ్రైనేజీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయడం లేదు. మూసీ సుందరీకరణ ఉద్దేశ్యం ఏంటి? ప్రాజెక్టు ఎలా ఉండబోతుంది, నిధులు ఎక్కడ నుండి తీసుకొస్తున్నరు, లక్షా యాభై వేల కోట్లు అవసరమా?

కేవలం పేదప్రజల ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలు మాత్రమే చేస్తున్నారు. బుల్డోజర్‌కి అడ్డం వస్తే తొక్కు కుంటూ ముందుకెళుతందని రేవంత్ రెడ్డి చెప్తున్నారు. అందుకోసమే భారతీయ జనతా

పార్టీ తరఫున ప్రజలకు ధైర్యం చెప్పే కార్యక్రమాన్ని ఈరోజు చేస్తున్నాం.

కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డేనా?

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినొన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

ప్రతిపక్షం ఫామ్‌హౌస్‌కే పరిమితమైంది

(మొదటి పేజీ తరువాయి)

లక్షమంది మహిళలు పాల్గొంటారని అన్నారు.ఈ సదస్సులో 11 నెలల ప్రజాపాలనను సీఎం వివరిస్తారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అనుకున్నారని కానీ కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో భూముల దోపిడీ అంతా ఇంతా కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా విధానం మారాలనే యంగ్ ఇండియా స్కూళ్లను తీసుకువచ్చామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా వైద్య రంగంలో మార్పులు తీసుకువస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందని కానీ బీఆర్ఎస్ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనే ఉండదని స్పష్టం చేశారు.

బీజేపీ కులమతాల పేరుతో రాజకీయాలు చేస్తూ ఉనికి కోసం ప్రయత్నిస్తోందని చెప్పారు. తొమ్మిది నెలల్లోనే 48వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేళలో బీఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాల కంటే తమ ప్రభుత్వం తొమ్మిది నెలలో ఇచ్చిన ఉద్యోగాలే ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ యాభైవేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ఆ లెక్కన తాము ఒకే ఏడాది అన్ని ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయిందన్నారు.

విద్యార్థులు చనిపోతున్నా
పట్టించుకోరా?

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కరించడం లేదు? అని, విద్యార్థుల పక్షాన ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులను ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు బండి సంజయ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థి స్వాతి ప్రియ ఆత్మహత్యకు కారణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న స్వాతిప్రియ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని బండి సంజయ్ అన్నారు. అరెస్ట్ చేసిన ఏబీవీపీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని, ఇంకా జాప్యం చేయకుండా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు బండి సంజయ్.

గుజరాత్ గులాంలుగా
శిండే.. అజిత్ పవార్‌లు

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ నేపథ్యంలో

అధికార ఎన్డీయే కూటమి, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. కాంగ్రెస్ తరపున ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఎన్డీయే కూటమి తరపున ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం చేస్తున్నారు. తెలుగువారు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్డీయే నుంచి కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రచారంలో సందడి చేశారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉండే ముంబైలో బీజేపీ నేతలు తమ మిత్రపక్షం ఏపీ సీఎం చంద్రబాబు బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ప్రచారానికి ఆహ్వానించారు. ఈనేపథ్యంలో నేడు పవన్ కళ్యాణ్ ప్రచారం చేపట్టారు.

మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు

(మొదటి పేజీ తరువాయి)

కష్టాలు ప్రతి మనిషికి వస్తాయి. మనకు కూడా వచ్చాయి. కానీ వాటిని మనం గట్టిగా ఎదుర్కోవాలి. 2000 సంవత్సరంలో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒక్కరే ఉన్నారు. 24 ఏళ్లలో ఇంతింతై వటుండింతే అన్నట్లుగా రాష్ట్రం నలుమూలలా బీఆర్ఎస్ బలంగా మారింది. కేసీఆర్ అంటే ఒక శక్తి. కేసీఆర్ ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడు.

గతంలోనూ ఎంతో మంది కేసీఆర్ ఫినిష్ చేస్తా అన్నారు. కానీ చరిత్ర తొంగి చూసుకో రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను ఫినిష్ చేస్తా అన్న వాళ్లు ఎక్కడ ఉన్నారో...వాళ్లతోనే కాలేదు. నువ్వు ఎంత?కేసీఆర్ తెలంగాణ తీసుకురాకపోయి ఉంటే... రేవంత్ రెడ్డికి సీటు సీటు ఉంటుందేనా పదవులు ఉండటం కాదు. ప్రజల గుండెల్లో కేసీఆర్కి ప్రత్యేక స్థానం ఉంది. రేవంత్ రెడ్డి టెక్నికల్ ప్రాబ్లమ్స్ తో ఎత్తైన కుర్చీలో కూర్చుంటున్నాడు. ఎత్తైన కుర్చీలో కూర్చుంటే పెద్దోళ్లు అయిపోరు.

కేసీఆర్ రైతుబంధు రూ. 10 వేలు బిచ్చం వేసినట్లు వేస్తున్నాడు. మేము రూ. 15 వేలు ఇస్తాం అని నువ్వే కదా అన్నావ్. వానాకాలం రైతు బంధు ఇప్పటికీ పడలేదు. దాన్ని ఎగ్గొట్టారు. రైతన్నలు ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నారు. కేసీఆర్ లక్ష రుణమాఫీ చేస్తే నేను రెండు లక్షలు చేస్తా అంటివి.సోనియమ్మ బర్త్ డే నాడే చేస్తా అంటివి. ఒక ఏడాది అయిపోయింది. మళ్లీ సోనియమ్మా బర్త్ డే వస్తోంది. ఇప్పటి వరకు రైతు రుణమాఫీ, రైతుభరోసా ఇవ్వలేదు. సోనియా గాంధీని మాత్రమే కాదు. మొత్తం ప్రజలందరినీ మోసం చేశాడు. దేవుళ్లను కూడా వదలకుండా ఏ దేవుని దగ్గరకు పోతే అక్కడ ఓట్లు వేశాడు. దేవుళ్లను మోసం చేసిన మొదటి వ్యక్తి ఈ రేవంత్ రెడ్డి.

పంద్రాగస్టు లోపు రుణమాఫీ అంటివి. ఎగిరెగిరిపడితివి. హరీష్ రావుతో సవాల్ చేస్తివి. ఇప్పుడు ఏమైంది? ఒక్క హిందూ దేవుళ్లను మాత్రమే కాదు అన్ని మతాల దేవుళ్లను మోసం చేశాడు. జిల్లాల్లో కాంగ్రెస్ హామీలు నమ్మి కొంతమంది మోసపోయారు. కానీ హైదరాబాద్ లో కాంగ్రెస్ నైజం తెలుసు కాబట్టి వాళ్లకు ఓటు వేయలేదు. హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు.

మనం గెలిపించిన వాళ్లు మనల్ని వదలిపోయారు. కానీ ఆయన పశ్చాత్తాపం చెందటం ఖాయం. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన వెళ్లిపోయిన సరే కార్యకర్తలే పార్టీ నడుపుతుండటం సంతోషనిస్తోంది. ప్రతిపక్షంగా ఉండి కూడా ప్రజల కోసం పోరాడి వాళ్ల గుండెల్లో శాశ్వత స్థానం సంపాందిచుకోవచ్చు.

మూసీ పేరుతో ఢిల్లీకి మూటలు పంపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నస్తున్నాడని మూసీ బాధిత ప్రాంతాల్లో పర్యటించాం. రాజేంద్రనగర్ నియోజకవర్గం మొత్తం మేము తిరిగితే...ప్రజలు చాలా ఆవేదన వ్యక్తం చేశారు.

మా కష్టంలో ఎవరు మాతో ఉన్నారో మాకు అర్థమైందని అన్నారు. 40, 50 ఏళ్ల నుంచి ఉన్న మీ భూములకు రిజిస్ట్రేషన్లు చేసి ట్యాక్స్ లు కట్టించుకొని కబ్జాదారులు అంటారా? కోట్ల విలువ చేసిన ఇళ్లను కూల గొట్టి ప్రజలను దిక్కులేని వాళ్లను చేసే ప్రయత్నం చేస్తున్నారు. కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనే తాను కట్టించినట్లు ఇస్తామని చెబు తున్నాడు. బీజేపీ నాయకులు మొత్తానికి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ కు స్పందించి ఇవ్వాళ మూసీ పక్కన పండుకుంటారంట. చాలా సంతోషం.

మూసీ లో జరుగుతున్న అక్రమాలపై ప్రజలకు కచ్చితంగా వివరంగా చెప్పాల్సి అవసరం మాపైన ఉంది. మూసీకి పునరుజ్జీవం అని రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నాడు. గత 60 ఏళ్ల నుంచే మూసీలోకి మురికి నీళ్లు వస్తున్నాయి. మూసీని మనమే మురికి కూపం చేసినట్లు మాట్లాడుతున్నాడు. మూసీ మురికి కూపం కావటానికి నిజానికి కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలే కారణం. అప్పుడు ఇదే రేవంత్ రెడ్డి ఆ పార్టీల్లోనే ఉన్నాడు. మేము మాత్రమే మూసీని బాగు చేసేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేశాం. పేదవాళ్ల గూడు కూలగొట్టకుండానే మూసీని బాగు చేసే ప్రయత్నం చేశాం. మూసీ భౌగోళిక స్వరూపం ప్రకారం 90 శాతం మురికి, వాన నీళ్లు గ్రావిటీ ద్వారానే నదిలోకి వస్తాయి. మంచి రేవుల నుంచి ప్రతాప సింగారం వరకు మూసీలోకి వేగంగా కిందకు నీళ్లు పోతాయి. 56 కిలోమీటర్ల పరిధిలోనే 84 మీటర్లు కిందికి ఆగకుండా నీళ్లు పోతాయి. హైదరాబాద్‌లో రోజుకు 2 వేల ఎంఎల్డీల మురికి నీరు ఉత్పత్తి అవుతోంది.మూసీని తిరిగి బతికించాలంటే ముందు మురికి నీటిని శుద్ధి చేయండని కేసీఆర్ మాకు చెప్పారు. కేసీఆర్ దాదాపు రూ. 4 వేల కోట్లతో 12 వందల ఎంఎల్డీ ల ఎస్టీపీలను నిర్మించారు. దేశంలోనే అతి ఎస్టీపీలను హైదరాబాద్ లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. కరోనా సమయంలో కూడా రోడ్లు, ఫ్లై ఓవర్లు వేసుకున్నాం.

చిత్తశుద్ధితో పనిచేయటంతో 100 శాతం మురికి నీటి శుద్ధి నగరంగా హైదరాబాద్ నిలిచింది. 80 శాతం మూసీ శుద్ధి ఎస్టీపీల నిర్మాణంతో పూర్తి అయినట్లే. ఇక మేడిగడ్డ నుంచి నీళ్లను తీసుకొచ్చి కొండ పోచమ్మ సాగర్ ద్వారా గండిపేటకు తేవాలని నిర్ణయించాం. ఒక వైపు వ్యవసాయానికి నీళ్లు, మరొక వైపు పట్టణాలు, హైదరాబాద్ కు నీళ్లు తెచ్చేలా కాళేశ్వరం కట్టాం. గోదావరి నుంచి గండిపేటకు నీళ్లు తెచ్చేందుకు గతేడాది మే లోనే తీర్మానం పాస్ చేశాం.

11 వంద కోట్ల రూపాయలతో గండిపేట గేట్ల నీళ్లు ఎత్తితే కిందకు ఫ్రెష్ వాటర్ ఇచ్చేలా ప్లాన్ చేశాం. మూసీ మీద దాదాపు 15 బ్రిడ్జిలను కూడా మంజూరు చేశాం. ఆ బ్రిడ్జిల కిందనే చెక్ డ్యామ్ లు కట్టాం. మూసీ లో ఎప్పుడు నీళ్లు ఉండే విధంగా దాన్ని జీవనదిగా చేసేందుకు అన్ని సిద్ధం చేశాం. కేవలం రూ. 11 వందల కోట్లు ఖర్చు చేస్తే చాలు మూసీ పునరుజ్జీవం జరిగినట్లే.

కానీ ముఖ్యమంత్రి రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట. ఎందుకు అంత ఖర్చు అంటే ఒక్కడు సమాధానం చెప్పారు. నేను ఇదే విషయాన్ని ప్రెస్ మీట్ లో అడిగితే అంత ఖర్చు చేస్తామని ఎవరు చెప్పారంటూ సీఎం, డిప్యూటీ సీఎం ఒంటికాలిపై లేచారు. ముందు 50 వేల కోట్లని ఇదే సీఎం మాట్లాడారు. ఆ తర్వాత 70 వేల కోట్లతో అని జూపల్లి, ఆ తర్వాత రు. లక్షా 50 వేల కోట్ల అని మళ్లీ ఇదే రేవంత్ రెడ్డి అన్నాడు. మళ్లీ నేను చెప్పలేదంటాడు. కానీ రిలీజ్ చేసిన తెలంగాణ గ్రోత్ స్టోరీ బుక్ లోనూ మూసీ పునరుజ్జీవం కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అని లెక్క చెప్పారు. ఎందుకు ఇంత ఖర్చు అంటే నవ్వొచ్చే విధంగా కారణాలు చెబుతున్నారు.

బఫర్ జోన్ లో ఇళ్లను కూల్చేస్తారంట. అక్కడ పేద వాళ్ల ఇళ్లు కూల్చేసి బడా మాల్స్ కడుతారంట. పేదవాళ్ల ఇళ్లను మురికి నీళ్లు వస్తున్నాయని కూలగొట్టి...మాల్స్ కడితే వాటి నుంచి సుగంధం వస్తుందా? బఫర్ జోన్ లో పేద వాళ్ల ఇళ్లు కూల్చేసినప్పుడు... మళ్లీ అక్కడ మాల్స్ ఏ విధంగా కడుతారు? మూసీ మే లూటో...ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది వీళ్ల తీరు.

రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు.

ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరి ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట లో భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్. మనం గట్టిగా మూసీ గురించి అడిగితే కొత్త పల్లవి ఎత్తుకున్నారు. బాపు ఘాట్ వద్ద అతి పెద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని పెడతామని చెబుతున్నారు.

గాంధీ గారికి విగ్రహాలు ఇష్టం ఉండదని అవే డబ్బులతో పేదవాళ్లకు మంచి చేయాలని మహాత్మా గాంధీ గారి మనువడు చెప్పారు. గాడ్సే శిష్యుడు, గాడ్సే వారసుడు రేవంత్ రెడ్డి. గాంధీ విగ్రహాన్ని గాడ్సే పెడితే ఊరుకుందామా? మహత్మా గాంధీని విగ్రహాన్ని అడ్డుపెట్టుకొని శిఖండి రాజకీయాలు చేస్తామంటే మంచిది కాదు. ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలకు పైసలు లేవంట. మూసీ పేరుతో రూ. లక్షా 50 వేల కోట్లు మాత్రం ఉన్నాయంట.

11 వంద కోట్లతో అయిపోయే మూసీ పునరుజ్జీవం విషయంలో మూసీలో రూ. లక్షా 50 వేల కోట్లు పోసే కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడితే ఎంత ప్రయోజనం అంటూ ప్రశ్నించారు కదా? మరి మూసీ తో మురిసే రైతులెందరూ, మూసీ తో కొత్తగా సాగులోకి వచ్చే ఆయకట్టు ఎంత? మూసీ మూటల్లో మీ వాటా ఎంత? బీజేపీ కూడా మొత్తానికి ఈ విషయంలో స్పందించింది. సంతోషం.రూ. లక్షా 50 వేల కోట్లు ఎవడి అబ్బ సొత్తని ఖర్చు చేస్తారో అడగండి. అడగటంతో ఆపకుండా విచారణ కూడా చేపట్టాలని నేను కోరుతున్నా.

కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎం అయిపోయిందని ప్రధాని మోడీయే అంటారు. మరి ఎందుకు విచారణ జరపకుండా మౌనంగా ఉన్నారు. మేము అమృత్ టెండర్ల గురించి ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు సమాధానం లేదు. మూసీ పేరుతో రూ. లక్షా 50 వేల కోట్లు లూటీ చేస్తుంటే బీజేపీ వాళ్లు ప్రశ్నించటం లేదు. త్రిపుల్ ఆర్ సినిమా కన్నా ఆర్ఆర్ ట్యాక్స్ లు ఎక్కువ అయ్యాయంటూ ప్రధాని మోడీయే అన్నాడు. కానీ రేవంత్ రెడ్డి పై ఎందుకు చర్యలు లేవు.

మణికొండలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఛైర్మన్, వైస్ ఛ

వధువును ఆశీర్వదిస్తున్న నాయకులు

వధువును ఆశీర్వదించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్

కొత్తకోట, నవంబర్ 16(నమస్తే ఉదయం): రామకృష్ణాపురం గ్రామంలో మధుగం పద్మ బారతయ్య కూతురు సుస్మిత ప్రధానం కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో

కొత్తకోట మండల పార్టీ అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్, మార్కెట్ డైరెక్టర్ మాజీ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కానాయపల్లి కరుణాకర్ రెడ్డి, పామాపురం హరిచంద్ర రెడ్డి, మిరాశి పల్లి నీలవర్ధన్ రెడ్డి, బి రాములు నాయుడు, జంగం పరమేష్, నాగరాజు యాదవ్, కురుమూర్తి యాదవ్, సింగల్ విండో సీఈవో రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం చేసిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ రాములు

నందిగామ, నవంబర్ 16(నమస్తే ఉదయం): నందిగామ మండల కేంద్రంలో ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం గురుస్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో నందిగామ విద్యా కమిటీ మాజీ చైర్మన్ జాంగారి రాములు ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి ఆశీస్సుల అనంతరం అయ్యప్ప

మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయంలో మొదటి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రాములును పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, బి సుదర్శన్ గౌడ్, చింపోటి కృష్ణ గౌడ్, బి కృష్ణ యాదవ్, రమేష్ యాదవ్ ఎర్రగారి రమేష్ , రాములు పలువురు స్వాములు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

హెూమాలు.. వ్రతాలు, నోములు చేసిన వైనం

నందిగామ,నవంబర్ 16 (నమస్తే ఉదయం): నందిగామ మండలంలో కార్తీక మాస పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హైందవులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక పౌర్ణమి సందర్భంగా తమ జీవితాల్లో వెలుగులు

కార్తీక పౌర్ణమి సందర్భంగా హెూమం నిర్వహిస్తున్న భక్తులు

నింపాలని నోములు, వ్రతాలు నిర్వహించారు. మండలంలో కార్తీక పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలు కిటకిటలాడాయి. సాయంత్రం వేళల్లో ఇళ్ళను రకరకాల దీపకాంతులతో అలంకరించి ఇంటిల్లిపాది ఆనందోత్సవాల మధ్య బాణసంచాకాల్చి,విందు వినోదాలతో సంబరాలు జరుపుకున్నారు.

ఓవైసీ బ్రదర్స్‌పై ఈసీకి ఫిర్యాదు!

రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారంటూ ఫిర్యాదు

హైదరాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం): ప్రజల మధ్య కల్లోలం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలపై చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్, ముంబై పోలీసు కమిషనర్ లకు శివసేన లేఖ రాసింది. ఇటీవల షోలాపూర్ లో జరిగిన ఓ బహిరంగ సభలో వీరు ఇచ్చిన ప్రసంగాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఆరోపించింది. ఈ మేరకు శివసేన సోషల్ మీడియా ఇంఛార్జ్ రహుల్ కనాల్ పోల్ ప్యానెల్ రాసిన లేఖలో ఓవైసీ సోదరులు తమ ప్రసంగాల ద్వారా రాష్ట్రంలోని వివిధ వర్గాల వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. ఓవైసీ సోదరుల ప్రసంగంలో ప్రజాశాంతికి భంగం కలిగించే ప్రకటనలు ఉన్నాయని తెలిపారు. మతం ప్రాతిపదికన శత్రుత్వం, మతాల మధ్య విభజను సృష్టించడం లాంటివి ఉన్నాయని పేర్కొన్నారు. మత సామరస్యానికి విఘాతం కలిగించడం, సమాజంలో అశాంతి సృష్టించడం లక్ష్యంగా ఓవైసీ సోదరుల ప్రసంగం ఉందని, వారి ప్రసంగంలో నేరపూరిత కంటెంట్ స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. వారి ఉద్వేగ భరితమైన ప్రసంగాల వల్ల ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. ఓవైసీ సోదరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, ఓవైసీ బ్రదర్స్ ప్రసంగం వీడియో ఆధారంగా సమగ్ర విచారణ జరిపి దర్యాప్తు చేయాలని పోలీసులను కోరారు.

వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందుల గురి కాకుండా పనులు చేపట్టండి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 16(నమస్తే ఉదయం): వివిధ కాలనీలో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందుల గురి కాకుండా స్ట్రామ్ వాటర్ పైప్ లైన్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. శనివారం నియోజకవర్గం పరిధిలోని నేరేడు మేట్ డివిజన్ పరిధిలోని స్వర్ణాంధ్ర ఫేస్2, రామా ఫ్రెండ్స్ అసోసియేషన్, గోల్ఫ్ ప్రైడ్ హెూమ్స్ నందనవనం కాలనీ, విల్లా గార్డెన్స్ అయిదు కాలనీల సభ్యులతో కలసి ఎస్.ఈ.రత్నాకర్ తో మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశ మయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... వర్షా కాలంలో ఈ అయిదు కాలనీలకు సంబంధించిన ప్రవాహానికి ఔట్లేట్ లేకపోవడంతో కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎస్.ఈ.దృష్టికి తీసుకెళ్లారు. చాలా ఏళ్లుగా అధికారులను అభ్యర్థిస్తున్నా ప్రపోజల్స్ ముందుకెళ్లడం లేదని, దీనికి తోడు విచ్చలవిడిగా భవన నిర్మాణాలకు అనుమతులివ్వడంతో వర్షపు నీరు రోడ్ల మీదికి చేరి ప్రమాధకరంగా మారే అవకాశం ఉందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి కాలనీవాసులు వివరించారు. జిహెచ్ ఎంసి అధికారులు అనుమతులు ఇచ్చే సమయంలో క్షేత్ర

స్థాయిలో పరిశీలించకుండా అనుమతులు ఇవ్వడంతో ఇక్కడున్న కాలనీల డ్రైనేజీ వ్యవస్థ సరిపోడం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వివరించారు.అధికారుల శాఖాపరమైన సమన్వయ లోపంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇది ఇలాగే ఉంటే పరిస్థితి ఇంకా దారుణంగా మారుతుందని మర్రి రాజశేఖర్ రెడ్డి ఎస్ఈ రత్నాకర్‌తో తెలిపారు. త్వరలోనే జోనల్ కమిషనర్‌తో కలిసి ఈ కాలనీలలో పర్యటిస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం విక్రయించుకోవాలి

మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

కొత్తకోట, నవంబర్ 16(నమస్తే ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగు ప్రశాంత అన్నారు. శనివారం కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సి డి సి చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్ మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని రైతులు దళారుల చేతిలో పడవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్స్ జి హరిచంద్ర రెడ్డి, బీచుపల్లి యాదవ్,నీలవర్ధన్ రెడ్డి, ఎం

రామకృష్ణాపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పి రాములు నాయుడు, మూలమల్ల విక్రసింహారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కురుమూర్తి, ఎండి మహమూద్,మున్నూరు నరసింహులు, ఎండి గఫార్, రైతులు పాల్గొన్నారు.

మాజీ మంత్రులు కేటీఆర్, సబితా రెడ్డి, యువనేత కార్తీక్ రెడ్డిలకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న బాబుల్ రెడ్డి నగర్ వాసులు

మాజీ మంత్రి కేటీఆర్, సబితా రెడ్డిలను ఆహ్వానించిన స్వరూప్ సంప్రదాయ జిల్లా సేవా సమితి

రాజేంద్రనగర్, నవంబరు 16(నమస్తే ఉదయం): స్వా స్వరూప్ సంప్రదాయ జిల్లా సేవా సమితి వారి ఆధ్వర్యంలో అనంత శ్రీ విభూషిత జగద్గురు రామానందచార్య, శ్రీ స్వామి నరేంద్ర చార్యజి, జగద్గురు రామానందచార్య దక్షిణపీఠం నానాజీదాం పాదుకల దర్శన కార్యక్రమానికి మాజీ మంత్రి కె తారక రామారావు,మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ స్టేట్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి ని ఆహ్వాన పత్రిక అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కె.టి.రామారావు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పటిష్టంగా ఉందని పార్టీ శ్రేణులు సమిష్టిగా కలిసి పనిచేసి ప్రజా సమస్యలపై తాను తప్పకుండా తప్పకుండా రాజేంద్రనగర్ నియోజకవర్గం వస్తానని బిఆర్ఎస్ నాయకుల భుజం తట్టి చెప్పారు. రాబోయే రోజులలో ఉప ఎన్నికలు తప్పకుండా వస్తాయి మరోసారి బిఆర్ఎస్ జెండా రాజేంద్రనగర్ లో రెపరెపలాడలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ , నాయకులు రాము యాదవ్, అరుణ్ ముదిరాజ్, ఈశ్వర్ నేత కార్తీక్ ముదిరాజ్, రిషి స్వరూప్ సంప్రదాయ జిల్లా సేవా సమితి సభ్యులు దిలీప్ పంచ్, మధుకర్ ,దానాజీ, లడ్ గె భీమ్రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు

పటేల్ ఎంక్లేవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 16(నమస్తే ఉదయం): పటేల్ ఎంక్లేవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడుమెట్ డివిజన్ యాప్రాల్ ప్రాంతంలోని పటేల్ ఎంక్లేవ్ వాసులు సి.సి.రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులతో మాట్లాడి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి బల్దియా కమిషనర్ కి పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ ప్రతినిధులు వరదరాజన్, హెచ్ వి రావు ,కేశవ రెడ్డి సామ్ , యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న పటేల్ ఎంక్లేవ్ అసోసియేషన్ ప్రతినిధులు



బలిజపల్లి దేవయ్య శెట్టి(ఫైల్ ఫోటో), మంటల్లో పూర్తిగా దగ్ధమైన దేవయ్య

కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో వృద్ధుడు సజీవ దహనం

కొత్తకోట, నవంబర్ 16(నమస్తే ఉదయం):
కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వృద్ధుడు సజీవ దహనమై మృతి చెందిన సంఘటన కొత్తకోట పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. బలిజపల్లి దేవయ్య శెట్టి (95)అనే వృద్ధుడు తన సొంత ఇంట్లో ఒక్కడే ఉంటూన్నాడు. అయితే శుక్రవారం రాత్రి యధావిధిగా ఇంట్లో ఒక్కడే పడుకున్నాడు .శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకుని మంటలు వ్యాపించడంతో మంటల్లో పూర్తిగా శరీరం కాలిపోవడంతో మరణించాడని బంధువులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులకు బహుమతులు ప్రధానం చేస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

చిన్నారులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- తహసిల్దార్ చంద్రశేఖర్

చార్మినార్, నవంబర్ 16(నమస్తే ఉదయం):
చిన్నారులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పాతబస్తీ దూ ద్ బౌలిలోని ఆశ్రిత హోమ్‌లో జరిగిన బాలల వారోత్సవాల కార్యక్రమానికి బహదూర్ పుర మండలం తహసీల్ దారు చంద్రశేఖర్

చిన్నారులతో తాసిల్దార్ చంద్రశేఖర్, ఎస్ ఐ రవీందర్

ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందరంగా తహసిల్దార్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ... బాలికలు కష్ట పడి చదు వు కుంటే తప్పకుండా ఉన్నత రంగాలలో రాణిస్తారన్నారు. పలువురు బాలికలకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కామాటిపుర ఎస్ఐ రవీందర్,క్రాంతి కుమార్.నంది అవార్డు గ్రహీత కబీర్,కార్యక్రమం కో ఆర్డినేటర్ వి.పర్వతాలు తో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, నవంబరు 16(నమస్తే ఉదయం):
కాటేదాన్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివరం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు కాటేదాన్ పారిశ్రామిక వాడ, సాయిబాబా నగర్, గంగోత్రి విద్యుత్ ఫీడర్ పారిశ్రామిక ప్రాంతం, గణేష్ నగర్, అమ్మ గార్డెన్, పైనీరు స్కూల్, బాబా టెంట్ హౌస్, షమ టెంట్ హౌస్, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు కాటేదాన్ పారిశ్రామిక వాడ, నేతాజీ నగర్, శ్రీరామ్నగర్ ప్రాంతాలలో వివిధ

మరమత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటేదాన్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.
గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్‌లో... గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని రవి ఫుడ్ విద్యుత్ లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామికవాడ, రామ్ చరణ్ ఆయిల్ మిల్, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా వ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 8570 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు:
- అభ్యర్థులు సూచించిన నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి
- జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 16 (నమస్తే ఉదయం):
ఈ నెల 17 , 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (TGPSC) ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-3 కేంద్రాల వద్ద జిల్లా లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు తెలియజేశారు.

గద్వాల్ జిల్లా కేంద్రంలోని 22 పరీక్ష కేంద్రాలు, ఎర్రవల్లి చౌరస్తాలో 3 పరీక్షా కేంద్రాలు మొత్తం 25 కేంద్రాల వద్ద సుమారుగా 170 మంది పోలీసు అధికారులు , సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది. మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 8570 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అందుకు సంబంధించి 5 రూట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు,మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదన్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్‌లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏర్పాటు చేసిన ఐదు రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద డిఎఫ్ఎండి, హెచ్చైచ్ఎండి లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డయల్-100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు,ఆందోళనకు గురి కాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి డి.ఎస్పి సత్యనారాయణ సమావేశం ఏర్పాటు చేసి బ్రీఫింగ్ చేయడం జరిగింది.

లగచర్ల ఘటనలో పోలీసులపై అత్యాచార కేసులు పెట్టాలి

- పోలీసులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఎస్సీ, ఎస్టీ మహిళలు చెబుతున్నారు.
- లగచర్ల బాధితులతో కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు
- గిరిజనులపై రేవంత్ రెడ్డి దురంహకారం చూపిస్తూ వారి భూములు లాక్కుంటున్నాడు
- ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్
- లగచర్ల అధికారులపై కాదు...గిరిజనులపై దాడి జరిగింది-ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఊరుకోం. లగచర్లలో పర్యటిస్తాం
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

హైదరాబాద్,నవంబర్ 16(నమస్తే ఉదయం):
లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలిశారు. కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదును సమర్పించారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు ఏ విధంగా అఘయిత్యాలకు పాల్పడ్డారో కమిషన్ కు వివరించారు.

రైతులు దాడులు చేశారన్న కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి మహిళలను బూతులు తిట్టారని...లైంగికంగా వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.

గిరిజనులపై రేవంత్ రెడ్డి దురహంకారంతో వ్యవహరిస్తున్నాడు : సత్యవతి రాథోడ్

కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి పరాకాష్ట పాలనకు లగచర్ల లో పోలీసుల అమానుష దాడియే ఉదాహరణ అన్నారు. రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములను లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించటంలో వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి...ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయితే మాకు లాభం జరగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు.

ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమావు తాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని...ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టటమేమిటనీ ప్రశ్నించారు. అర్ధరాత్రి, అపరాత్రి అని చూడకుండా రైతులను జైలుల్లో పెట్టటం అమానుషమని మండిపడ్డారు.

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీని మెప్పించేందుకు పెడుతున్న దృష్టిలో 10 శాతమన్న ఇక్కడ ప్రజలపై పెట్టాలని సూచించారు. ఇకనైనా బుద్ధి మార్చుకొని...గిరిజనులను వాళ్ల బతుకు వాళ్లు బతికేలా వదిలేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి రాజ్యాంగేతర శక్తిగా మారాడని మండిపడ్డారు. కలెక్టర్ పై దాడులు చేశారంటూ అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. వెంటనే రైతులపై పెట్టినా కేసులను ఉపసంహరించుకోవాలన్నారు.

అధికారులపై కాదు... గిరిజనులపైనే దాడి జరిగింది-ఆర్ఎస్పీ

లగచర్లపై నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో ఎస్సీ, ఎస్టీ మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. పోలీసులు తమపై లైంగిక వేధిం పులకు పాల్పడ్డారంటూ ఎస్సీ, ఎస్టీ మహిళలు చెబుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు.

ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఊరుకోం : కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు.ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కార ణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

- మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో షార్ట్‌సర్క్యూట్ !!
- 10 మంది చిన్నారులు మృతి
- మరో16 మంది చిన్నారులు తీవ్ర గాయాలు

ఝాన్సీ, నవంబర్ 16(నమస్తే ఉదయం):
ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఝాన్సీలోని మెడికల్ కాలేజీ చైల్డ్‌వార్డ్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో16 మంది చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. షార్ట్‌సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగాయని ఇంతకుముందు చెప్పినా ఇప్పుడు భిన్నమైన వార్తలు వస్తున్నాయి. ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేసేందుకు ఓ నర్సు అగ్గిపుల్ల వెలిగించిందని, అగ్గిపుల్ల వెలిగిన వెంటనే వార్డు మొత్తం మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షి చెప్పారు.ఝాన్సీలోని రాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజ్‌లో తన కొడుకును చేర్చిన వారిలో హమీర్‌పూర్ నివాసి భగవాన్ దాస్ ఒకరు. నిన్న మంటలు చెలరేగినప్పుడు.. భగవాన్ దాస్ వార్డులో ఉన్నాడు. ప్రాథమిక విచారణలో షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు తెలిపారు. కానీ ఈ ఘటన వెనుక అసలు కారణాన్ని ప్రత్యక్ష సాక్షి భగవాన్ దాస్ చెప్పాడు. భగవాన్ దాస్ ప్రకారం.. పిల్లల వార్డులో ఆక్సిజన్ సిలిండర్ పైపును కనెక్ట్ చేయడానికి నర్సు అగ్గిపుల్లని వెలిగించింది. ఆమె అగ్గిపెట్టె వెలిగించిన వెంటనే, వార్డు మొత్తం మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగిన వెంటనే, భగవాన్ దాస్ 3 నుంచి 4 మంది పిల్లలను తన మెడకు చుట్టికుని బయటకు పరిగెత్తాడు. కొంత మందిని రక్షించాడు. ఇదిలా ఉండగా.. ఈ

ఘటనపై మరో ఆశ్చర్యకరమైన విషయం తెలిసింది. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక అలారం మోగింది. కానీ.. ఆ వార్డులో ఉంచిన అగ్నిమాపక సిలిండర్ల వల్ల ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. సిలిండర్‌లో నింపిన లిక్విడ్‌ను గడువు తేదీ కూడా ముగిసినట్లు తేలింది. అంటే అగ్నిమాపక యంత్రం గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా.. ఈ సిలిండర్లు ఖాళీగా ఉన్నాయని చూపించేందుకు ఇక్కడే ఉంచారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733